ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 11 ఏప్రిల్, 2024 | పేజీలు : 4




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు

# మీడియా సెంటర్ పరిశీలన



**ప్రజాపక్షం/సూర్యాపేట :** లోకసభ ఎన్నికల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, బ్యాంకు ట్రాన్సాక్షన్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా, ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంలను నల్గొండ ఆర్‌ఓ డి చందన, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావులు, ఎస్‌పి రాహుల్ హెగ్డే, ఎస్‌పి చందనాదీప్తిలు బుధవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అందించాలని, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రచారం చేయవద్దని సూచించారు. మీడియా ప్రకటనలకు సంబంధించి ఎంసి, ఎంసీ నుండి ముందస్తు అనుమతి పొందిన తరువాత మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అందించాలని కోరారు. జిల్లాలో డిజిటల్ బ్యాంకింగ్ వివరాలను అడిగి తెసుకున్నారు. ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రీంలో ఎఫ్‌ఎస్‌టి టీములు వారి వాహనాలు, ఎస్‌ఎస్ టింలు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చూసి హర్షం వ్యక్తం చేశారు. వీరి వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డిప్యూటి డిఇవో నటరాజు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి - సిఎం రేవంత్

ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులుతో మాటామంతి



**ప్రజాపక్షం/చండూరు :** రాష్ట్రంలోని బడ్జెట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి వాటిని అన్ని విధాల అందుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారని ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ను ఎంఎల్‌ఎ రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే ప్రైవేట్ పాఠశాల సమస్యలపైన ట్రస్మా రాష్ట్ర కమిటీతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థులకు ట్రస్మా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి ట్రస్మా డైరీని బహుకరించారు.

# రచనల ద్వారా సమాజాన్ని చైతన్యం చేయాలి

**పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య**

**ప్రజాపక్షం /నల్లగొండ :** నల్లగొండకు సంబందించిన కవుల చరిత్ర ఇంతవరకు రాలేదు నాలుగు దశాబ్దాల తర్వాత ఇంత సమగ్రంగా కవుల చరిత్ర రాసిన పున్నా అంజయ్య అభినందనీయుడు అని పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్ బి ఆర్ గార్డెన్స్ లో సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది కవి సమ్మేళనం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన నీలగిరి కవుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సాహిత్యం పైన కవిత్వం పైన పరిశోధనలు జరుగుతున్నాయి. పరిస్థితిలో కవుల చరిత్ర రావడం ఎంతో అవసరం అన్నారు. అంబటి పూడి స్ఫూర్తి వల్ల సాహితీ మేఖల తొమ్మిది దశాబ్దాలుగా ఎదిగిందన్నరు పల్లెలను దైవంగా భావించిన నాకు ఇప్పుడు పల్లెలు చిన్నబోయి వున్నాయని వాటిని చైతన్య పర్చాల్సిన అవసరముందన్నారు. శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కవులు తమ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యం చేయాలన్నారు. విద్యా వైద్య రంగాలలో తమ కాలాన్ని గన్నులాగ పడునుపెట్టాలని కోరారు. మేరెడ్డి యాదగిరి రెడ్డి అధ్యక్షతన ఉగాది కవిసమ్మేలనం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో గందూరి లక్ష్మినారాయణ బైరెడ్డి కృష్ణారెడ్డి అద్దంకి లక్ష్మయ్య కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సాగర్ల సతయ్య దీకొండ వెంకటేశ్వర్లు డాక్టర్ కలువకొలను పద్మ కుమారి తదితరులు పాల్గొన్నారు అనంతరం వివిధరంగాలలో విశిష్ట సేవలందించిన ఎనిమిది మందికి ఉగాది పురస్కారాలను అందజేశారు. పురస్కారాలు పొందిన వారిలో భూతం ముత్యాలు,సుందర దేశికుల్, మునాసు వెంకట్ స్తైబాబ రావిరాల నర్సయ్య పెన్నా మోహన శర్మ నవీన్ గుర్రం మేఘన ఉన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో
మతోన్మాద
బిజెపిని
ఓడించండి



## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలనాథ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ రాములు నాయక్, ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిడి రాంరెడ్డి, రాజునాయక్, రాజేష్ పైలెట్, బేతాళ శ్రీనివాసులు, దేవస్థాన చైర్మన్ బలరాం, గొడుగు చంద్రమౌళి, తునికి మహేష్, జూపల్లి చంద్రమౌళి, జూపల్లి శ్రీకాంత్, కట్ట నరసింహ, గుల్లని సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో పేద ముస్లిం కుటుంబాలకు యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం ముగింపు, రంజాన్ పండగను పురస్కరించుకొని, 15 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అదేవిధంగా నందికొండ మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంలో సహాయపడుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సిబ్బందికి పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులు వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ కమిటీ ముస్లిం మత పెద్దలు సభ్యులు హాఫీజ్ అబ్దుల్, వహీద్, సుభాని, షబ్బీర్, ముజ్జు, నజీర్, కాజా, షరీఫ్, జమీర్ ,ఆదిల్, సయ్యద్, బిల్డర్ నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** భువనగిరి గడ్డమీద ఎగిరేది బిఆర్ఎస్ జండానె అని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధీరావత్ రమేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఒడగొట్టి బాధపడుతున్నారని ప్రజలంతా ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వెసి కెసిఆర్ రుణం తీర్చుకోవాలని చూస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు రెండు లక్షల ఓట్లకు పైన మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత భువనగిరి పార్లమెంటు ప్రజల పైన ఉందని ఆయన అన్నారు.

## జహంగీర్‌ను గెలిపించండి

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలో ఉన్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఓటర్లను ప్రాధేయపడ్డారు. బుధవారం రోజున మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి, సుమారు 35 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ రైతు, రైతు కూలీలు, మహిళలు, ఉద్యోగుల సమస్యల కోసం పోరాడుతూ నిత్యం వారి మధ్యనే ఉన్న వ్యక్తి జహంగీర్ అని అన్నారు. అవకాశవాద, అవినీతికర పార్టీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించి, కమ్యూనిస్ట్ అభ్యర్థులను గెలిపించాలని నగేష్ విజప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, చొప్పరి సంధ్యారాణి, పాలమాకుల అర్జున్, బొబ్బలి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే ఎన్ఎస్‌యుఐ ధ్యేయం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపే ధ్యేయంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు పనిచేయాలని శాలిగౌరారం మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు లోడంగి మహేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంస్థ అయిన ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో లోడంగి మహేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించారని , రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత బలంగా పని చేసి 14 స్థానాలకు పైగా గెలిచేందుకు పని చేయాలి కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కట్లకుంట్ల రమేష్, చిల్లెం శెట్టి



సాయి గణేష్ ,మిరియాల సాయి, కొల్లూరి శేఖర్, సురారపు కిషోర్, దండెపల్లి శివ, నల్గొండ మనోజ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం, వేముల సాయి కుమార్,బట్ట అనిల్,పెండల వినయ్,వేముల కుమార్, బొల్లికొండ గణేష్ , మొలగురి సందీప్, నాగేంద్ర బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారా దళిత హక్కులను సాధించుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరి :** పోరాటాల ద్వారా దళిత హక్కులను సాధించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితి భువనగిరి మండలం, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం భువనగిరిలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కోట శంకర్ అధ్యక్షత వహించినారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా రాజ్యాంగాన్ని మార్చే దశలో కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ పాల్గొని సమావేశంలో ప్రభుత్వాలు దళితులపై అమలుపరుస్తున్న విధానాలపై మాట్లాడినారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు




వస్తువుల అభిలాష్, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కోట శంకర్, ఎడ్ల సుధీర్, దాసరి లక్ష్మయ్య, ముదుగుల ఉప్పలయ్య, పల్లెపాటి వెంకటేశం, ఏసమల్ల రవీందర్, పల్లెపాటి వంశీ, పల్లెపాడు కిషన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా కోట శంకర్, కమిటీ సభ్యులుగా ఎడ్ల సుధీర్, దాసరి మారయ్య, ముదుగుల ఉప్పలయ్య, పల్లెపాటి వెంకటయ్య, వంశీ లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## ఉగాది పురస్కార సేవా అవార్డుల అందచేత

**ప్రజాపక్షం / హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డమాచరం గ్రామంలో శ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో సేవలందించిన వారికి ఉగాది పురస్కార సేవా అవార్డులనుబుధవారం సేవా సంస్థ చైర్మన్ చిమట సైదులు వైస్ చైర్మన్ ఆవుల పెద్ద చంద్రయ్య, పలువురు కళాకారులతో కలసి వారికి అందచేశారు.సామాజిక సేవా కార్యక్రమాల మహిళా విభాగంలో పంచాయతీ కార్యదర్శి గిరిజాకుమారి, పురుషుల విభాగంతో వాంకుడోతు రమేష్ ఉగాది పురస్కార సేవా అవార్డులను అందుకోవడం జరిగింది. స్వచ్ఛంధ సేవాసంస్థ వారు అవా



ర్డులు అందుకున్న వారిని శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాకారులు రౌతు వెంకటేశ్వర్లు,యరగాని గోపాలం,గడ్డం సత్యనారాయణ,మాదుగుల లింగయ్య, అద్దంకి మాధవి, మాద్గుల పద్మ,ఆవుల సైదమ్మ,తుమ్మల సునీత, మౌనిక, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి నల్లగొండ నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంకుఠీత దీక్ష, ధార్మిక చింతనలతో ముస్లింలంతా నెల రోజులపాటు దీక్షలు చేపట్టారని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం నెలవుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## మద్యం మత్తులో మహిళపై దాడి

**ప్రజాపక్షం/అనంతగిరి :** మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో స్వీపర్‌గా పనిచేస్తున్న దళిత మహిళ సునితను మండల కేంద్రానికి చెందిన కొందరు కులం పేరుతో దూషించి అవమానపర్చి మంగళవారం రాత్రి భౌతికదాడికి పాల్పడ్డారు.ఈ ఘటనపై అనంతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందనరాలేదు.ఈ పాశవిక దాడి దుర్మార్గ చర్యకు నిందితులను కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ చేసింది.అధికార పార్టీ నాయకుల అండగా చేసుకుని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన నిందితులపై 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ కమిటీ నాయకులు తెలిపారు.

## కామ్రేడ్ సాంబయ్య మృతి ఎఐటియుసికి తీరని లోటు

**ప్రజాపక్షం/దేవరకొండ ;** సివిల్ సప్లై హమాలి కార్మికుడు కంభంపాటి సాంబయ్య మృతి తీరనిలోటు అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన పార్థివ దేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మొదటి నుండి హమాలి కార్మికుల సమస్యలపై రెట్ల పెంపు కోసం పిఎఫ్, ఈఎస్ఐ సాధన కోసం ఏఐటీయూసీ పిలుపులో భాగంగా ఎన్నో ఉద్యమాలలో పాల్గొని హమాలీ కార్మికుల హక్కుల సాధనలో ముందుండి పోరాడిన సాంబయ్య అకాల మరణం వారి కుటుంబానికి, సంఘానికి తీరని లోటు అని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు నీల వెంకటయ్య, మండల కార్యదర్శి మల్లయ్య, మైనోద్దిన్, మహేష్, హమాలీ కార్మికులు ఉన్నారు.

## ఈద్గాల వద్ద చదును చేసిన సిబ్బంది

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టణంలోని మూడు ఈద్గాల వద్ద గురువారం నమాజ్ ఈదుల్‌ఫిత్ర్ కోసం సిద్ధం చేశారు. మండలంలోని అవంతీపురం నిర్వహణ బాధ్యులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా టీక్యాతండాలోని ఈద్గాలో బాధ్యులు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గా వద్ద మున్సిపల్ నిధులతో చదును చేసి ఈద్గా గోడకు సున్నం చేశఋరు. ఈ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఆయా ఈద్గాలలో షామియానాలు, తాగునీ సౌకర్యం కల్పించారు

## ఎఐసిసి పార్లమెంట్ ఇన్‌చార్జికి సన్మానం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టణంలోని అశోక్‌నగర్ లతిఫియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎం.ఎ.సలీంను ఏఐసీసీ నల్లగొండ పార్లమెంట్ మైనార్టీ ఇన్‌చార్జిగా నియమించిన సందర్భంగా ముస్లీం మత పెద్దలు, ముస్లీం యువత హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకు అహర్నిషలు కృషి చేస్తానని, రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ వచ్చేలా కృష్టపడ్తానని వాగ్దానం చేశారు. తనను సన్మానించిన మసీద్ కమిటీ, ముస్లీం మత పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పేద ముస్లింకు నగదు తోఫా



**ప్రజాపక్షం/చిట్యాల :** రంజాన్ పండుగను పురస్కరించుకుని బిజెపి నాయకుడు ఒక పేద ముస్లీం వ్యక్తికి నగదును అందజేసిన ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో చోటు చేసుకుంది. భారతీయ జనతా పార్టీకి చెందిన కూనూరు సంజయ్‌దాస్ పట్టణానికి చెందిన పేద కుటుంబానికి చెందిన, డ్రైవర్ వృత్తి చేసుకునే నయీమోద్దీన్‌కు రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని రూ. 4000 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ట్రిబుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లీం మహిళలకు రక్షణగా నిలిచారన్నారు. మైనార్టీల సంరక్షణ కోసం బిజెపి పాటు పడుతుందని సంజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలకు కంప్యూటర్ సౌండ్ సిస్టమ్ బహుకరణ



**ప్రజాపక్షం/అనంతగిరి :** మండలంలో వెంకట్రాంపురం గ్రామంలో ఉన్న అంగన్‌వాడి పాఠశాలకు అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, ఎగ్జామ్ బ్రాంచ్ సిఈవోగా పనిచేస్తున్న డాక్టర్ వై.వి.ఆర్ నాగపవన్ కంప్యూటర్, సౌండ్ సిస్టమ్‌ను బుధవారం అంగన్‌వాడి టీచర్ చంద్రకళకు అందచేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ చంద్రకళ పాఠశాలకు కంప్యూటర్, సౌండ్ సిస్టమ్ ఇచ్చిన నాగపవన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మంగా, పంచాయతీ కార్యదర్శి గోపి, పాలోతు తిరుపతాచారి, పిల్లలు పాల్గొన్నారు.

# విప్లవ కళారంగ సారథి కామ్రేడ్ కానూరి

**ప్రజాపక్షం/కోదాడ :** అసమానతలు లేని సమాజం కోసం తన కలాన్ని,గళాన్ని అంకితం చేసిన విప్లవ కళా రంగ సారథి కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు అని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు.బుధవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో అరుణోయ వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ దోపికి గురవుతున్న జనం బతుకులలో మార్పు కోసం జీవితాన్ని వెంకటేశ్వరరావు అంకితం చేసాడన్నారు. కళ కల కోసం కాదు కళ ప్రజల కోసమని నమ్మిన ఆచరణశీలి వెంకటేశ్వరరావు అన్నారు.అరుణోదయ సంస్థ వ్యవస్థాపకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాలు తిరిగి ఎంతో మంది శిక్షణ ఇచ్చి కళాకారులు తీర్చిదిద్ది విప్లవోద్యమ విస్తరణకు తోడ్పాటు అందించాడన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ కానూరి అందించిన విప్లవ కళాస్ఫూర్తితో ప్రశ్నించే గొంతుకలవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు, పివైఎల్ జిల్లా నాయకులు అనంతరామయ్య, కామళ్ల ప్రతాప్, మైసయ్య, విజయ్, రామారావు, ఖాసీం, నరసింహారావు, వెంకన్న పాల్గొన్నారు.



## శ్రీరామ నవమి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవ కమిటి సభ్యులు పసునూరి యుగేందర్‌రెడ్డి, నీల లక్ష్మయ్య, మైల బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాల పోస్టర్‌ను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 16 నుండి 18వ తేది వరకు రాముల వారి ఉత్సవాలు నిర్వహించడంతో పాటు పాత ఊరు అభయ ఆంజనేయ దేవాలయం నుండి రథోత్సవం ఉంటుందని వారు అన్నారు. ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బూడిద వెంకటయ్య, గంట శ్రీను, చందా ధనుంజయ, నూతనగంటి ఈశ్వర్, కుంభం యాదగిరిగౌడ్, దాచేపల్లి నరేందర్, యాదయ్య, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక



**ప్రజాపక్షం/చండూరు :** ఇఫ్తర్ విందు మతసామరస్యానికి ప్రతీక అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం చండూరు మున్సిపాలిటీలోని ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లీం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని ,రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడి శ్రీనివాసులును ముస్లీం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్, కాంగ్రెస్ పారటీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత ,చంద్రశేఖర్‌గౌడ్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, భూతరాజు వేణు, ఐతరాజు మల్లేశం, గండూరి జనార్ధన్, ముజ్జు, ముస్లీం మత పెద్దలు ,ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని అమ్మనబోలు గ్రామం నుండి నార్కట్‌పల్లికి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా, ఈ మేరకు నార్కట్‌పల్లి పోలీస్ లు ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుబడి చేసి పిఎస్ కు తరలించినట్లు నార్కట్పల్లి ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఇట్టి ట్రాక్టర్, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గిరి ఉన్నారు.

## రజక సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొలనుపాక బాపూజీ రజక సంఘం నూతన అధ్యక్షుడిగా మామిడాల బాల మల్లేష్, ఉపాధ్యక్షుడిగా బాబు, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా భాను చందర్, కార్యదర్శిగా శ్రీశైలం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం సంఘ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడాల మైసయ్య, నర్సింహులు, సోమయ్య, కిష్టయ్య, నర్సింహులు, అంజయ్య, బిక్షపతి, ఎల్లయ్య, నాగరాజు, పెంటయ్య, యాదగిరి, శంకర్, రమేష్, కిష్టయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ రైతు సంఘం మండల అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ గోదాల సురేష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి నిమ్మల సురేష్ గౌడ్, గొంగిడి రమేష్ మాజీ ఎంపీపీ ,ప్రస్తుత భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం బిజెపి అధ్యక్షుడు జమ్ము రమేష్ , నాయకులు గిరగాని యాదగిరి, చాడ శ్యామ్ సుందర్ రెడ్డి, ఆలేటి నరేష్, ఎరుకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిష్కరణ దినోత్సవం

**ప్రజాపక్షం/వేములపల్లి :** (ఎన్ఎస్‌యుఐ) నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బొంగర్ల వినోద్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడి యువతరం హక్కుల సాధన కోసం ముందుండి నడిపించేది ఎన్ఎస్‌యుఐ అని అన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఎన్ఎస్‌యుఐ పాత్ర ఎంతో ఉందని అన్నారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్యకర్తలు అంతా నడుం బిగించి బిజెపి అధికారాన్ని కూలదోయడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి రాష్ట్ర నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి.ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె హాజీ, నాయకులు పగడాల వెంకన్న, రాము, పల్లె సైదులు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్యను తీర్చేందుకు హెల్ప్ లైన్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వేసవి కాలాన్ని వేసవి కాలంలో మంచినీటి ఎద్దడితోపాటు త్రాగునీరు సరఫరాలలో సమస్యలను పరిష్కరించేందుకు పోచంపల్లి మున్సిపల్ ప్రజలకు హెల్ప్ లైన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ కే.వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పోచంపల్లి పురపాలక సంఘము పరిధిలోని అన్ని ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా సక్రమంగా జరుగుతుందని ప్రజలు నీటిని వృధా చెయ్యకుండా మెరుగైన రీతిలో వాడుకోవాలని తెలిపారు. ఎండాకాలంలో సహజంగా తీవ్రమైన నీటి కొరత ఏర్పడుతుంది కాబట్టి దాన్ని అధిగమించేందుకు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేశామని. తాగు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తినా 8125552012, 9948654763 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలను చెప్పవచ్చని ఈ సదుపాయాన్ని మున్సిపల్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ప్రకృతితో మమేకమయ్యేందుకు వనభోజనాలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఋతుచక్రం కాలగమనంలో వచ్చే ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉన్నప్పటికీ చైత్ర మాసానికి మాత్రం ఎంతో ప్రత్యేకత ఉంది. దైనందిన జీవితంలో ఎన్నో సవాళ్ల ప్రతి సవాళ్లతో మనిషి మనుగడ కోసం సాగించే పోరాటంలో ప్రతి సమస్య వెనక పరిష్కారం, కష్టం వెను వెనక సుఖం, బాధ వెనక సంతోషం, కన్నీళ్ల వర్షం వెనుక పన్నీటి సాగర తుషారాలు, మోడు బారిన జీవితాల వెనుక కొత్త చిగురులు తొడిగే వసంతాగనం మాదిరిగా సరికొత్త ఆశల జీవితం ఉంటుందనే సత్యం నిరంతరం చాటి చెప్పేదే వసంతకాలం. మనిషి ప్రకృతిలో ఒక భాగమని దాన్ని కాదని క్షణమైనా బ్రతకలేడని పంచభూతాలకు ఆదిదైవం భానుడైతే అయితే మిగిలిన ప్రాణవాయువు,జలానికి ప్రకృతే మూలాధారం.అందుకే ఆఒడిలోనే కాసేపు సేద తీరి ప్రకృతి మాతను పూజించి కృతజ్ఞత తెలుపుతూ కలకాలం ఇలాగే మనిషి సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఈమాసంలో చేసే వనభోజనాలు ఎంతో ప్రత్యేకం. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ప్రకృతి ఎంత ప్రకోపించిన మనిషి జీవితం తిరిగి ప్రకృతికే పునరంకితం అవ్వాలని శుభానికి ఆహ్వానంగా ప్రార్థిస్తూ వేడుక చేసుకుంటారు.అందుకే ప్రతి ఏటా ఉగాది పండుగ తర్వాత గ్రామాల్లోని కాలనీవాసులు కొన్ని సమూహాలుగా ఏర్పడి వనభోజన మహోత్సవాలను నిర్వహిస్తూ ఉంటారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా కలిసి ఉత్సాహంగా ఉల్లాసంగా వనానికి వెళ్లి అందరూ కలిసి వంట వార్పు చేసుకుని భోజనాలు చేసి మంచి ఆరోగ్యకర వాతావరణంలో పండగ చేసుకుంటారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని భద్రావతి కాలనీవాసులు బుధవారం వనభోజన మహోత్సవంలో పాల్గొన్నారు. భోగ గణేష్,కలకుంట్ల రమేష్, యాదగిరి,మిరియాల క్రిష్ణమూర్తి, కాసకోటి నాగులు తదితరులు ఈ వేడుకలు చేసుకున్నారు.



## బియ్యం పంపిణీ

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోటగిరి హరినాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి బుధవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు దశరథ, గాజుల కర్ణాకర్, చందు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు రమేష్‌నాయక్ సహకారంతో నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాపక్షం/డిండి ;** డిండి పట్టణంలో బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ సహకారంతో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా కార్యక్రమంలో పాల్గొని, ముస్లీం సోదరి సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపి 21 మంది నిరుపేద ముస్లీం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరిమోని శ్రీనివాస్, బలముల తిరుపతయ్య, గుర్రం సురేష్, మేడమోని నిరంజన్, రషీద్, లింగమయ్య, వెంకటేష్, ఫీర్ మహ్మద్, శ్రీను, ఇస్మాయిల్, మోహినోద్దిన్, లక్ష్మణ్, బాను, వినోద్, శ్రీనివాస్‌చారి, నజీర్, షౌకత్, లక్ష్మయ్య, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల పరిధిలోని కనుముకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులైన మాజీ ఎంపిటిసి పాక జంగయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి, మాజీ వార్డు నెంబర్ గజ్జి సాయికిరణ్‌తో పాటు 20 మంది భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశం యాదవ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేశం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సుక్క రవి, మాజీ సర్పంచ్ సుక్క శంకర్, రమేష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు తిరుమలేష్, కోట సత్తిరెడ్డి ముదిగొండ రాములు, గజ్జి ఎట్టయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలకు ఈద్గా మైదానం ముస్తాబు

**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని సాలార్జంగ్ పేటలో గల ఈద్గా మైదానం రంజాన్ ప్రార్థనలకు ముస్తాబు చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ షేక్ మదార్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి ఈద్గా వద్ద పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మున్సిపల్ కమిషనర్ రమాదేవిల సహకారంతో ఈద్గా వద్ద ప్రార్థనలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కౌన్సిలర్ మదార్ పేర్కొన్నారు.

## వినూత్న రీతిలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు

**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని తేజ టాలెంట్ విద్యార్థులు బుధవారం మత సామరస్యాన్ని పాటిస్తూ వినూత్న రీతిలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈద్ ముబారక్ పేరుతో కూర్చొని వారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఎం.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయస్సు నుండి అన్ని మతాల సారాన్ని తెలియజేయాలని ఒకరి పండుగను మరొకరు జరుపుకుంటూ వారి ఇండ్లలో అందరికి శుభాకాంక్షలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ సంతోష్ కుమార్, రామ్మూర్తి, సోమనాయక్, నవ్య, ఝాన్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంట మహేశ్వరుని బోనాల వేడుక

**ప్రజాపక్షం/గుండాల ;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో కటమయ్య బోనాల జాతర ఉత్సవాలను భక్తులు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు గౌడ సంఘ అధ్యక్షులు యమగాని వెంకటేష్ గౌడ్, గూడ యాదయ్యగౌడ్, గూడ చిన్న రవి గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ దంతూరి మల్లయ్య, బత్తిని మహేష్‌గౌడ్, రాజుగౌడ్, భాస్కర్‌గౌడ్, నరేష్, పరశరాములు యువత, మహిళలు పాల్గొని ఉత్సవాలలో పాల్గొని మొక్కులు చెల్లించారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు కుంభం రాములు మృతి



**ప్రజాపక్షం/డిండి ;** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కందుకూరు గ్రామశాఖ నిర్మాణంలో ఒకరైన కుంభం రాములు బుధవారం తుది శ్వాస విడిచారు. కుంభం రాములు సిపిఐ కందుకూరు గ్రామశాఖ నిర్మాణంలో కీలక పాత్ర వహించారు. ప్రజల చైతన్యం కోసం నాడు బుర్రకథ బందగీ దళంలో రాములు పని చేశారు. సీనియర్ నాయకులుగా నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబ సభ్యుడిగా తుది శ్వాస వరకు కుంభం రాములు కొనసాగారు. బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచిన రాములు అంత్యక్రియలు గురువారం కందుకూరు లో నిర్వహించనున్నారు.

## ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కుల మతాలకు అతీతంగా ప్రజాపాలనలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ, మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని జమా మసీదులో పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు ముఖ్య కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు పాత మల్లేష్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ సాదిక్ ఆరిఫ్ ,షరీఫ్ ,అజ్గర్, అజస్, అబ్బాస్ అన్వర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు ఈ విందులో పాల్గొన్నారు.

## 22న బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్



**ప్రజాపక్షం/భువనగిరి :** ఈ నెల 22న బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు ఎంపి అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజి ఎమ్మెల్యే గొంగిడి సునిత తెలిపారు. బుధవారం భువనగిరి శివారులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 22న ఉదయం 10 నుండి 11 వరకు శ్రీ లక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకుని, టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను అన్యాయానికి గురిచేస్తుందని అన్నారు. భువనగిరి ఖిలాపైన ఎగిరేది గులాభి జెండానే అని దీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థిగా క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ప్రతీ ఒక్కరూ సైనికుల వలె పనిచేయాలని కోరారు. ఈనెల 13న యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని గొంగిడి సునిత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, మాజీ జెడ్పీటిసి మందడి రామకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదగిరి, గంగుల శ్రీనివాస్ యాదవ్, వైస్ ఎంపిపి మహేందర్ రెడ్డి, నాయకులు కొలుకొండ రాములు, ఎండి బురాన్, మన్నె శ్రీధర్, మహేందర్ రెడ్డి, తోటకూర బీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## 9000 కోట్లతో భువనగిరి జిల్లా అభివృద్ధి



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ ఉద్యమంలో పనిచేసి నరేంద్ర మోడీ అధికారంలో ఉండగా వారిని మెప్పించి ఒప్పించి ఒకేసారి భువనగిరి జిల్లాకు రూ.9000 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామని బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మల్లికార్జున బాపూజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 15 సార్లు భువనగిరి పార్లమెంటు అభ్యర్థులుగా గత ప్రభుత్వాలు పనిచేసి ఏ ఒక్కరు అభివృద్ధి చేయలేదని ఒక్కసారి భువనగిరి పార్లమెంటుగా గెలిచి రూ.9000 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. 220 ఎకరాల భూమిలో ఏఎంసి 1400 కోట్లతో నిర్మించామన్నారు. భువనగిరికి కేంద్రీయ విశ్వవిద్యాలయం 24 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ఎంఎంటీఎస్ 440 కోట్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. భువనగిరి జిల్లా ప్రాంత వాసులకు పాస్‌పోర్టు తీసుకెళ్లడానికి హైదరాబాద్‌కు వెళ్లేదారని అది గమనించామని భువనగిరిలోనే పాస్పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాసాపేట రాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవేంద్ర, నాయకులు సతీష్, శ్రీనివాస్, రవి, సురేష్, లక్ష్మి , అర్చన, శంకర్, కిషన్, సందీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/దేవరకొండ ;** దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లీం మైనార్టీ సోదర సోదరీమణులు ఆనందాల మధ్య రంజాన్ వేడుకలు జరుపుకోవాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆకాంక్షించారు. ముస్లీం మైనార్టీలు అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్దలతో ఉపవాసాలతో జరుపుకునే పెద్ద పండుగ రంజాన్ అని రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు అల్లాను వేడుకుంటూ నెల రోజుల పాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు నిర్వహించి పండుగ జరుపుకుంటారని వారి కుటుంబాలలో ఆనందాలను విరజిల్లాలని తెలియజేశారు. సోదర భావంతో హిందూ ముస్లీం బాయ్ బాయ్ అనే లౌకికవాద తత్వాన్ని కాంగ్రెస్ పార్టీ విడనాడలేదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని మతాలను, కులాలను సమానంగా చూడడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు

## ఆర్‌కె ఆసుపత్రి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ కుమార్తె చిన్నారి ఆకృతి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం తమ చావా ఫౌండేషన్ ద్వారా నిర్వహించు కార్యక్రమాలైన రంజాన్ తోఫాను చిన్నారి ఆకృతి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులను తమ ఫౌండేషన్ ద్వారా అందిస్తూ ఉంటారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా తమ హాస్పిటల్ వద్ద పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల చేతి మీదగా ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను పలువురు డాక్టర్‌ని వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా రాజకుమార్, డాక్టర్ చావా ఆశ్లేష, చావా ఫౌండేషన్ అధినేత చావా లింగారావు, వారి సతీమణి చావా అనురాధ, చావా పృధ్వితేజ, మాస్టర్ చావా తారక్ నంద, అమ్మమ్మ తాతయ్య లక్ష్మీ కుమారి, సాంబశివరావు హాజరయ్యారు.

## జిల్లా కోఆర్డినేటర్‌గా మధు నియామకం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** దశాబ్ద కాలంగా సమాచార హక్కు చట్టంపై అవగాహనలు, అవినీతి రహిత సమాజానికి అవిశ్రాంత పోరాటం చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌గా డాక్టర్ లక్ష్మల మధును నియమిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ప్రకటించారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కొరకు పౌర సమాజం చైతన్యవంతమైన పాత్ర నిర్వహించాలన్నారు. సమగ్రమైన దేశ అభివృద్ధికి పారదర్శక, జవాబు దారి ప్రభుత్వాలు అవసరమన్నారు. కార్యక్రమంలో సంస్థ ముఖ్య సలహాదారు జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ , ప్రొపెసర్ బానోతు ధర్మానాయక్ , జనరల్ సెక్రటరీ డాక్టర్ పబ్బు ధర్మరాజు ,గాదం ఉత్తరయ్యలు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా షెటిల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఉగాది, అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఉమ్మడి నల్లగొండ జిల్లా షెటిల్ టోర్నమెంట్ పోటీలను అంబేద్కర్ లయన్స్ యూత్ గోవిందాపురం ఆధ్వర్యంలో ఆ వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీలు మానసిక, శారీరక ధారుడ్యానికి తోడ్పడుతాయన్నారు.పోటీలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయన్నారు.కార్యక్రమంలో నాయకులు పోతుల జ్ఞానయ్య,గిన్నెరెడ్డి వెంకటరెడ్డి,గొట్టెముక్కల రాములు,పాశం కోటమ్మ, అంబేద్కర్ లయన్స్ యూత్ అధ్యక్షులు రెంటాల కోటి, సభ్యులు బండి భాస్కర్,పాలడుగు రాజు,జెట్టి ప్రసాద్,బొప్పని రాజు,శ్రీను,గొర్రె వీరబాబు,ఉదారి రంజిత్,కందుల వెంకటేశ్వర్లు,రాజు,వినోద్,వేణు,క్రీడాకారులు పాల్గొన్నారు

## పేదముస్లిం కుటుంబాలకు చేయూత

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటిలోని సీతారాంనగర్, దద్దనాల చెరువు ముస్లిం కుటుంబాలకు ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు బుధవారం చేయూతనందించారు. ప్రతి కుటుంబానికి రూ.1500ల విలువైన బియ్యం, రూ.1000ల విలువైన నిత్యవసర సరుకులను అందచేశారు.ఈ సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు పేద ముస్లింలు రంజాన్ వేడుకను ఇబ్బందులు లేకుండా చేసుకునేలా సహాయం అందించినట్లు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నడిగూడెం :** మండలంలోని రామాపురం గ్రామంలో సికింద్రాబాద్ మహాంకాళీగూడెం పోలీస్టేషన్ సిఐ కుక్కడపు పరశురాం సహకారంతో నల్లగొండ జిల్లా కామినేని వైద్యకళాశాల డాక్టర్లచే బుదవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూత్కురు వెంకటరెడ్డి, తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, మందుల శ్రీను, కుక్కడపు భార్గవ్, సాంబశివరావు, వైద్య,ఆశా సిబ్బంది పప్పుల అన్నపూర్ణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.